
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | గురువారం 24 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# ఆర్డీటీ నెత్తిన కేంద్ర ప్రభుత్వం బాంబు

- ఎఫ్‌సీఆర్ ఏ రెన్యువల్ పునరుద్ధరణను నిలిపివేత
- ఫలితంగా నిధుల కొరతతో నీరసించిన ఆర్డీటీ
- 50 ఏళ్లకు పైగా అందుతున్న వైద్య సేవలు, ఉచిత విద్యకు పేదలకు దూరం
- వేలాది మంది ఉద్యోగుల కొనసాగింపుపై తీవ్ర ప్రభావం
- కేంద్ర ప్రభుత్వం తీరుపై రగులుతున్న అనంత ప్రజలు



ఆర్డిటిని రక్షించుకుందాం పోరాటానికి సిద్ధం కండి


మచ్చా రామలింగారెడ్డి




2

VicenteFerrer
Rural Development Trust





In December 2000, Bathalapalli Hospital was inaugurated by Vicente Ferrer and Anne Ferrer.







# టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

పాలనలో ఏఐని వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు సచివాలయంలో నిర్వహించిన ఏఐ వర్క్‌షాప్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలను డెలివరీ చేయొచ్చన్నారు. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఉంటుందని, త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని చెప్పుకొచ్చారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని చెప్పారు. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టాలన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలన్నారు. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని తెలిపారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. 2 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలని వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన -

మిగతా3లో






# స్థానిక సంస్థలు.. స్థానిక ప్రభుత్వాలుగా మారాలి

- ఆర్థిక, రాజకీయ, సామాజిక పటుత్వం అవసరం
- రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు నేరుగా నిధులు
- జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లకు అవార్డుల ప్రదానం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

'గ్రామ పంచాయతీలు బలంగా ఎదగాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్వయంతో ఐక్యంగా పని చేయాలి. అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తిని సాధించాలి. అభివద్ధి, ఆకాంక్షలు కలగలిపి స్వర్ణ గ్రామాలుగా వెలగాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి మాటకు అనుగుణంగా పల్లెలు జాతీయ సమగ్రతకు, సుస్థిరతకు కూడా మూల కేంద్రాలు కావాలి -

మిగతా3లో



# తెగువ చూపారు.. వారందరికీ సెల్యూట్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైఎస్సా ర్‌సీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని.. వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ముందుగా జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి మృతికి సంతాపంగా వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాసేపు మౌనం పాటించారు. అనంతరం సమావేశం ప్రారంభించారు. 'ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోంది" అని వైఎస్ జగన్ -

మిగతా3లో

అంకుశం
సాయంకాలం దినపత్రిక
గురువారం 24 ఏప్రిల్ 2025

# ఆర్డీటీ నెత్తిన కేంద్ర ప్రభుత్వం బాంబు






**(అంకుశం ప్రత్యేక ప్రతినిధి, అనంతపురం, ఏప్రిల్ 24):**
పేదల సంస్థగా పేరొందిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) నెత్తిన కేంద్ర ప్రభుత్వం బాంబు పేల్చింది. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ) కింద వివిధ దేశాల నుంచి ఆర్డీటీకి అందుతున్న సహాయానికి సంబంధించి రెన్యూవల్ పునరుద్ధరణ ను నిలిపివేసింది. ఫలితంగ భవిష్యత్తులో ఆర్డీటీ నిధుల కొరతతో కొట్టుమిట్టాడే పరిస్థితి నెలకొంది. కరువుతో నిత్యం నకనకలాడే అనంతపురం జిల్లా వాసులను ఆదుకోవాలనే ఉద్దేశంతో విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులు ఇతర దేశాల నుంచి వచ్చి ఆర్డీటీ సంస్థను నెలకొల్పారు. ఫెర్రర్ మృతి అనంతరం ఆయన కుమారుడు మంచో ఫెర్రర్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో మన్ననలు పొందారు ఫెర్రర్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలను నేరుగా కలుస్తూ అనంతపురం జిల్లా ముఖ్యంగా రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో వెనకబడిన వారి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి మంచో ఫెర్రర్ కృషి చేస్తున్నారుమొదట ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆ సంస్థ చేపట్టినసేవలు ప్రస్తుతం ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు విస్తరించింది. ముఖ్యంగా పేదరిక నిర్మూలన, పేదలకు విద్య, వైద్యం అందించడంతో పాటు ఇళ్లు నిర్మిస్తూ ఆయా కుటుంబాలకు అండగా ఉంటూ వస్తోంది. అలాంటి సంస్థలకు విదేశాల నుంచి వచ్చే నిధులను రాకుండా కేంద్రం అడ్డుకోవడంతో సంస్థ సేవల అమలు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఫలితాంగా పేదలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశాలున్నాయి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నిధులు కాకుండా నేరుగా విదేశాల నుంచి నిధులు తెచ్చి రాయలసీమ ముఖ్యంగా అనంతపురం జిల్లా ప్రజలకు విశిష్టమైన సేవలు అందించింది విన్సెంట్ ఫెర్రర్ కుటుంబం ప్రజలకు 60 సంవత్సరాలకు పైగా సేవ చేస్తున్న ఒక సంస్థపై ఈ విధంగా కక్ష కట్టి నిధులు ఆపేయడం ప్రజలు రగిలిపోతున్నారు కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాల పేద ప్రజలకు ఆదుకున్న ఆర్డిటికీ నిధులు రాకుండా అడ్డుకుంటే ప్రజలకు పెద్ద ఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉందిఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ఎక్కడ చూసినా ఆర్డిటి అంశం విస్తృతంగా చర్చ జరుగుతుంది ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ఎక్కడ చూసినా ఆర్డిటి వ్యవహారం పెద్ద ఎత్తున చర్చ జరగడంతో పాటు పోరాటానికి సిద్ధమవుతున్నాయి అన్ని వర్గాలు ప్రణాళికలు తయారు చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పార్టీలకు అతీతంగా పోరాడేందుకు అన్ని వర్గాలు సమాయత్తమవుతున్నాయి ఆర్డిటికీ నష్టం చేస్తే పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా ఊహించని నష్టం జరిగే ప్రమాదం ఉంది పెద్ద ఎత్తున అనంతపురం జిల్లా కర్నూలు నెల్లూరు జిల్లా ఇతర ప్రాంతాల్లో ఆర్టిటి సేవలు దాదాపుగా 3 వేలకు పైగా గ్రామాల్లో కొనసాగుతున్నాయి ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డు ఎక్కే అవకాశం ఉంది కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జిల్లాలో పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం అవుతుంది అధికార పార్టీ తెలుగుదేశం నాయకులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇది రాజకీయంగా చాలా ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ఆలోచించకపోతే పెద్ద ప్రమాదమే ఏర్పడే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు దీనిని అవకాశంగా తీసుకునేందుకు వైయస్సార్సీపి పావులు కదుపుతుంది వైయస్ జగన్ పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి చేనులను పోరాటానికి సమయత్వం చేసే అవకాశం పెద్ద ఎత్తున కనపడుతుంది వైసిపి పార్టీ ఈ అంశాన్ని రాజకీయంగా మలుచుకుంటే తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లాకు ఊహించని ఎదురు దెబ్బ తగలడం ఖాయంగా కనపడుతుంది పార్టీలు ఆర్డిటి అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునేందుకుప్రణాళికలు తయారు చేస్తున్నారు

సంస్థను ఎందుకు స్థాపించారంటే..
రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)ని 1969లో విన్సెంటూ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులచే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో స్థాపించబడింది. వీరు గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి, సమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించడానికి ఈ సంస్థను ప్రారంభించారు. సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత కరువు పీడిత ప్రాంతాల్లో 'ఫుడ్%-%ఫర్%-%వర్క్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. తద్వారా వేలాదిగా బావులు తవ్వటం, లక్షలాది గృహాల నిర్మాణం, కుష్ఠ వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టింది. తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు, భూమి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి కూలీలను రైతులుగా మార్చడంలో సహాయపడింది .

**లక్ష్యాలు..**
ఆర్డీటీయొక్క ప్రధాన లక్ష్యం గ్రామీణ సమాజాల్లో పేదరికం, బాధలు, అన్యాయాలను తొలగించి, స్థిరమైన అభివృద్ధి ద్వారా సమాజాన్ని సాధికారపరచడం. మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్న వ్యక్తులు, గిరిజన వర్గాలకు ప్రత్యేక దష్టి సారిస్తూ, విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కతిక%-%క్రీడా కార్యక్రమాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించేందుకు తీవ్రంగా కృషి చేసింది.

**విద్య..**
గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను మెరుగుపరచడానికి మొబైల్ లైబ్రరీలు, ట్యూషన్ స్కూళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా స్కాలర్‌షిప్‌లు అందిస్తోంది. 1978 నుండి 'ఎడ్యుకేషన్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేషన్' కార్యక్రమం ద్వారా పేద సమాజాల పిల్లలకు విద్యను అందిస్తోంది. ప్రొఫెషనల్ స్కూల్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజెస్ ద్వారా జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్ భాషలలో శిక్షణ ఇస్తున్నారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా విద్యా కోర్సులకు విద్యార్థులను ఎంపిక చేస్తుంది, ఇందులో విదేశీ భాషలు, కంప్యూటర్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ ఇస్తున్నారు.

ఆరోగ్యం..
బత్తలపల్లి (2000), కల్యాణదుర్గ్ (2006), కనేకల్ (2004)లో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్ స్థాపించింది . రోజువారీ 3,000 మంది పేదవారు ఈ ఆసుపత్రుల సేవలను వినియోగిస్తున్నారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ కార్యక్రమాలు, డ్రగ్%-%రెసిస్టెంట్ టీబీ చికిత్స కోసం ప్రభుత్వ గుర్తింపు పొందిన కేంద్రం. కోవిడ్%-%19 సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ ప్రైవేట్ ఆసుపత్రిగా గుర్తింపు, హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలకు 2022లో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుండి ఆర్డీటీ అవార్డును అందుకుంది.

మహిళా సాధికారత
లక్షలాది మంది మహిళలు స్వయం సహాయక బందాల్లో భాగంగా ఉన్నారు, వీరు సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేస్తూ, మినీ బ్యాంకుల్లో డబ్బు ఆదా చేస్తారు. వైకల్యం ఉన్న మహిళల కోసం ఉడెగోలెంలో హ్యాండీక్రాఫ్టస్ వర్క్‌షాప్ స్థాపించబడింది, వత్తి నైపుణ్యాలు అందిస్తుంది. ఆర్థిక స్వావలంబన కోసం ఆదాయ ఉత్పత్తి కార్యక్రమాలు, వత్తి శిక్షణ, మహిళల భద్రత, సమానత్వం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

**వైకల్యం ఉన్నవారి సంక్షేమం**
వేలాది మంది వైకల్యం ఉన్న వ్యక్తులకు సేవలు అందిస్తుంది. కమ్యూనిటీ%-%బేస్డ్ రిహాబిలిటేషన్ సెక్టర్ స్థాపించి, కృత్రిమ అవయవాలు, పునరావాస కేంద్రాలు, ఉపాధి అవకాశాలు అందిస్తుంది. వైకల్యం ఉన్న పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలు, సమగ్ర అభివద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

**వ్యవసాయం %-% పర్యావరణం..**
ఎకాలజీ సెక్టర్ ద్వారా నీటి, నేల పరిరక్షణ, అటవీకరణ, హార్టికల్చర్ ప్రవేశపెట్టింది.
వేలాది మంది రైతులకు మైక్రో%-%ఇరిగేషన్ వ్యవస్థలు అందించి, నీటి ఆదా, ఉత్పత్తి పెంపు సాధించింది. సౌర ఫలకాల సహాయంతో స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుంది.

**మౌలిక వసతులు..**
గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణం, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తుంది. 2012లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ నుండి గృహ నిర్మాణంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపు లభించింది .

**సాంస్కృతిక %-% క్రీడా కార్యక్రమాలు..**
అనంతపురం స్పోర్ట్స్ విలేజ్ స్థాపన ద్వారా క్రీడల ద్వారా సామాజిక మార్పును ప్రోత్సహిస్తుంది. అనంతరం క్రికెట్ గ్రౌండ్ రంజీ ట్రోఫీ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తుంది, ఇది వేగవంతమైన బౌలర్లకు అనుకూలమైన పిచ్‌లను కలిగి ఉంది. అల్ట్రామారథాన్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది, ఇందులో 2024లో 65 మంది భారతీయులు, 67 మంది విదేశీయులు పాల్గొన్నారు.

సేవలు అమలు జరిగే జిల్లాలు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 8 జిల్లాల్లో, 3,877 గ్రామాల్లో సంస్థ ద్వారా వివిధ సేవలు అమలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప, తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో సేవలు అందిస్తున్నారు.

సేవలకు గుర్తింపు..
సేవలకు గుర్తింపుగాను విన్సెంట్ ఫెర్రర్‌కు 2010లో నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయ్యారు. అన్నే ఫెర్రర్‌కు 2015లో జమనలాల్ బజాజ్ అవార్డు, 2019లో బాస్క్ ప్రభుత్వం నుండి 'ఇగ్నాసియో ఎల్లాకురియా డి కూపెరాసియోన్' అవార్డు లభించాయి. ఆర్డీటీ ఆసుపత్రులకు బయో%-%మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో 2003, 2010లో గుర్తింపు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీకి 2018లో ఇండియా స్పోర్ట్స్ అవార్డ్సుకు ఎంపికైంది.

ఇండియా ఫర్ ఇండియా ఇనిషియేటివ్..
ఇండియా ఫర్ ఇండియా ఇనిషియేటివ్ 2012లో ప్రారంభమైన ఈ కార్యక్రమం గ్రామీణ సమాజాల్లో స్వచ్ఛంద సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. 2023లో 3,200 గ్రామాల్లో 6,80,000 మంది పాల్గొని, 1,70,000 సేవా హుండీలు తెరిచారు. ఆర్టిటి సేవలు నిలిచిపోవడంతో పెద్ద ఎత్తున అనంతపురం జిల్లా రాయలసీమ ప్రజలు పోరాటానికి సిద్ధమవుతున్నారు పార్టీలకతీతంగా అన్ని సంఘాలు విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు పోరాడేందుకు ప్రణాళికలు తయారుచేసుకుంటున్నాయి వర్కింగ్ జర్నలిస్టు సైతం ఆర్డిటి టు అండగా పోరాడేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఆర్డిటికీ అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునే సమస్య లేదని ఎంత దాకైనా తెగిస్తామని కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు అన్ని రాజకీయ పార్టీలను ఒక వేదిక మీదకు తీసుకొచ్చి ఆర్డిటిని కాపాడుకుంటామని కులాలకు మతాలకు అతీతంగా అందరిని ఒక వేదిక పైకి తీసుకురావడంతో పాటు ఉమ్మడి ఆందోళనకు ప్రణాళికలు తయారు చేసి రాబోవు రోజుల్లో రాయలసీమలోని అన్ని జిల్లాల్లో పోరాటానికి సిద్ధమవుతామని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

# స్థానిక సంస్థలు.. స్థానిక ప్రభుత్వాలుగా మారాలి

-మొదటిపేజీ తరువాయి
అన్నారు. స్థానిక సంస్థలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి స్థానిక ప్రభుత్వాలుగా మారేలా ప్రతి ఒక్కరూ కషి చేయాలని, దానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "నాకు పల్లెలు అంటే ప్రాణం. పల్లెల్లో బతకాలని బలంగా ఉండేది. కానీ సాధ్యపడలేదు. కూటమి ప్రభుత్వంలో చాలా ఇష్టంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖలను చేపట్టాను. శాఖలను తీసుకున్న తర్వాత 2 నెలల పాటు సమగ్ర పరిశీలన చేసిన తర్వాత అధికారుల సమావేశంలో నేను చెప్పింది ఒక్కటే.. పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖల్లో ఏ పనికి ఏ నిధుల కేటాయింపు జరిగిందో అది పక్కాగా దానికే ఖర్చు చేయాలి. పారదర్శకంగా పనులు జరగాలి అని చెప్పాను. ఎలాంటి మళ్లింపులు, వధా ఖర్చులు లేకుండా పల్లెల్లో సౌకర్యాలు, వసతులు సమకూరాలి అని చెప్పాను. దాని ప్రకారమే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అలాగే పీఆర్, ఆర్.డి. శాఖల్లోని సిబ్బంది బదిలీలు ఎన్నడూ జరగనంత పారదర్శకంగా జరిపాం. సిఫార్సులకు, అవినీతికి తావు లేకుండా బదిలీలను పక్కాగా జరిపాం. మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సులు ఉన్నప్పటికీ నిబంధనలను అనుసరించి మాత్రమే బదిలీలు చేశాం. సమర్థత ఉన్నా నిర్లక్ష్యం కాబడిన ఉద్యోగులను, అధికారులకు తగిన సమున్నత అవకాశాలు ఇచ్చేలా ప్రణాళికతో ముందుకు వెళ్లాం. పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకొచ్చాం. దీని ఫలితమే సమష్టి కషితో పనులు పల్లెలలో వేగంగా జరుగుతున్నాయి. దీనిని ముందుకు తీసుకెళ్లడంలో ఎంతో కషి చేస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్ గారికి,




పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్ శ్రీ మైలవరపు కష్ణతేజ గారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతున్నాను. పనులను వేగవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు కూడా త్వరలోనే అందుతాయి. కేంద్రంలో కొన్ని ఆర్థికపరమైన అంశాల వల్ల ఆలస్యం అయింది. అవి త్వరలోనే తీరుతాయి. నాకు పాలనపరమైన అనుభవం లేకున్నా, ప్రజలకు మేలు చేయాలనే త్రికరణ శుద్ధి ఉంది. రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం . గ్రామ పంచాయతీలు గతంలో కులాలు, రాజకీయాలు, వర్గపోరుతో సతమతం అయ్యేవి. దీన్ని క్రమంగా అధిగమిస్తున్నాం. గ్రామ పంచాయతీలకు రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం. ఉపాధి కూలీ అనొద్దు.. ఉపాధి శ్రామికుడు లేదా నేస్తంగా పిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, ఏపీఎస్ఆర్ డీపీర్ కమిషర్ ఆర్. ముత్యాలరాజు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి, అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ వై.వి.కె. షణ్ముఖ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం సీఈ బాలు నాయక్, గ్రామీణ నీటిసరఫరా, పారిశుధ్య విభాగం చీఫ్ ఇంజినీర్ గాయత్రిదేవి, సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలు

-మొదటిపేజీ తరువాయి
భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా.. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు వర్క్‌షాప్‌కు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలించనున్నారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ ఏర్పాటు చేశారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్త పెన్షన్లకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి
పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కొత్తగా ధరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్‌ను జూన్ నుండి అందజేస్తారు. కాగా, 2014- 19 మధ్య టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెన్షన్ నమోదు ప్రక్రియ నిరంతరాయంగా జరిగేది. లబ్ధిదారులు వారంలో ఏ రోజైన సరే పెన్షను దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. అధికారులు వాటిని ఏ వారానికి ఆ వారం పరిశీలించి నెలాఖరుకు పెన్షన్ జాబితాను సిద్ధం చేసేవారు. ఫలితంగా అర్హులైన లబ్ధిదారులకు ఆ మరుసటి నెల నుంచే పెన్షన్ పొందే అవకాశం ఉండేది. కానీ, 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ విధానానికి చెక్ పెట్టింది. ఆరు నెలలకు ఒకసారి మాత్రమే లబ్ధిదారుల జాబితాను రూపొందించే విధానం తీసుకొచ్చింది.

# ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి ఉండాలి







- క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- కనగానపల్లిలో పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు
- 46టీంలతో, 20రోజుల పాటు క్రికెట్ పోటీలు

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 24:** రాప్తాడు నియోజకవర్గంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అందరూ క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని గ్రామీణ ప్రాంతంలో క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో కీ.శే. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో ఎమ్మెల్యే పరిచయ కార్యక్రమం జరిగింది. ఆ తర్వాత క్రికెట్ పోటీలను ఆమె ప్రారంభించారు. మొత్తం 20రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో 46క్రికెట్ టీంలు పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఒక ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలన్న ఉద్దేశ్యంతోనే పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల ఎక్కడ చూసినా.. పిల్లలు క్రికెట్ ఆడుతూ కనిపిస్తున్నారని.. ఇది ఒక మంచి పరిణామం అన్నారు. యువత ఖాళీ సమయం దొరికితే సెల్ ఫోన్లకు అతుక్కుపోకుండా.. ఇలా క్రికెట్ వంటి క్రీడలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కల్గుతుందని సునీత అన్నారు. అంతే కాకుండా ఇప్పుడు వివిధ గ్రామాల నుంచి వచ్చే జట్లు ఇక్కడ పాల్గొనడం వలన ఒక స్నేహపూర్వక వాతావరణ ఏర్పడుతుందన్నారు. అయితే ఇక్కడ గెలుపు, ఓటములు ముఖ్యం కాదని.. అందరిలో క్రీడా స్ఫూర్తి ఉండాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# సాయిబాబా చూపించిన సేవ మార్గంలో నడుద్దాం

- అందరినీ ప్రేమించు ...అందర్నీ సేవించు
- పుట్టపర్తి నారాయణా సేవలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి 24:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవ మార్గంలో మనమంతా నడుద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన సత్యసాయిబాబా 14 వ ఆరాధనోత్సవాల కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ తోపాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి , నాగనంద ,మనోహర్ శెట్టి నీమీష్ పాండే తదితరులు హాజరయ్యారు. స్టేడియంలో ఏర్పాటుచేసిన మహా నారాయణ సేవలో భక్తులకు అన్న ప్రసాదం చీరలు నూతన వస్త్రాలులను సాయి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ , హిమ వాహిని హిమ వాహిని ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు. ఈనారాయణ సేవా కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి సాయి భక్తులు భారీగా తరలివచ్చారు.

అక్కడికి తరలివచ్చిన భక్తులకు సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నూతన వస్త్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ , ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా వితరణ చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి సత్రంలో భక్తులకు అన్న వితరణ

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలి పుట్టపర్తి ఎస్ బి ఐ రోడ్డులోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి సత్రంలో సత్యసాయి ఆరాధనోత్సవాలు సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత అన్న వితరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోటా సత్యం, విద్యాసాగర్ ,నరేంద్ర ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మే 15 నుంచి 19 వరకు నున్నలోని 500 ఏళ్ల నాటి వేణుగోపాల స్వామి ఆలయ కుంభాభిషేకం

ఆలయ అర్చకులతో కలిసి ఆహ్వానపత్రికలను ఆవిష్కరించిన దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి హేమలతాదేవి



**అంకుశం ప్రతినిధి విజయవాడ ఏప్రిల్ 24:** ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ రూరల్ మండలం నున్నలో ఉన్న పవిత్రమైన శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్ల దేవస్థానంలో మే 15 నుండి 19 వరకు 'అష్టబంధన మహా సంప్రోక్షణ'ను (కుంభాభిషేకం) నిర్వహించనున్నారు. నున్న ఆలయ ప్రాంగణంలో దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలతా దేవి, ఆలయ అర్చకులతో కలిసి అధికారిక ఆహ్వాన పత్రికలను గురువారం ఆవిష్కరించారు. 500 సంవత్సరాలకు పైగా వారసత్వాన్ని కలిగి ఉన్న ఈ పురాతన ఆలయం, వాస్తవానికి నూజివీడు జమీందార్లు నిర్మించారు. ప్రాంతీయ ఆధ్యాత్మిక చరిత్రలో నెమలిలోని చారిత్రాత్మక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం తర్వాత రెండవ స్థానంలో ఈ ఆలయం ఉండటం విశేషం. ఈ ఆలయం 2013లో దాని మతపరమైన, నిర్మాణ ప్రాముఖ్యతను కాపాడుతూ పెద్ద పునర్నిర్మాణానికి గురైంది. ఈ సందర్భంగా ఈఓ హేమలతాదేవి మీడియాతో మాట్లాడుతూ ఐదురోజుల పాటు జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైఖానస ఆగమ సంప్రదాయాన్ని అనుసరించి పంచాహ్నిక దీక్ష, అష్టబంధన, మహా సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పర్యవేక్షణలోని ధర్మగిరి వేద పాఠశాలకు చెందిన శ్రీమాన్ మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు మార్గనిర్దేశం చేస్తూ ఈ వేడుక మొత్తం నిర్వహించనున్నారన్నారు. ప్రముఖ వేద పండితులు రొంపిచర్ల దత్త కుమార్ ఆయన రుత్వికుల బృందం ప్రధాన పూజలు, హోమాలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ముగింపు రోజైన మే 19న శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దివ్య శాంతి కల్యాణోత్సవం, అనంతరం భక్తులందరికీ అన్న సంతర్పణ (సమాజ విందు) నిర్వహించనున్నారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా, చిరస్మరణీయంగా నిర్వహించాలని ఈఓ హేమలతాదేవి విజ్ఞప్తి చేశారు. ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమంలో ప్రముఖ పండితులు రొంపిచర్ల శేషా చార్యులు, రొంపిచర్ల రాము, జ్యోతిష్య పండితులు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ పాల్గొన్నారు.

# పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి...

- "స్వచ్ఛత "లో శ్రీ సత్య సాయి జిల్లాకు అవార్డు రావడం హర్షనీయం .
- జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్...





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఏప్రిల్ 24:** శ్రీ సత్యసాయిజిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం చేయడానికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిచ్చారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాకు స్వచ్ఛ ఆంధ్ర అమలులో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం లో అవార్డు దక్కడం ఎంతో హర్షనీయమని పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం ఉదయం జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఘన చరిత్ర ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం తప్పనిసరిగా గ్రామ సభలను జరపాలని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం మరియు బాధ్యత మనందరిపై ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలో అనేక అంశాలను క్రోడీకరించి ప్రజా సంక్షేమం కోసం సమాజాభివృద్ధి కోసం గ్రామ స్వపరిపాలన లో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమైన మేరకు సవరణ చేసినట్లు తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ను జాతీయస్థాయిలో గౌరవ ప్రధాని పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఘనంగా నిర్వహిస్తుంటారని, అలాగే రాష్ట్రస్థాయిలలో ఆయా రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు జరుపుకుంటారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ప్రవేశపెట్టిన మొట్టమొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా రెండవ రాష్ట్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని గుర్తు చేశారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏప్రిల్ 24వ తేదీన 1993 నుండి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీ వ్యవస్థ అని గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ ( ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ) అని అన్నారు. ప్రస్తుతం స్థానిక స్వపరిపాలన సంస్థల వ్యవస్థగా గుర్తింపబడింది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం విద్య ఆరోగ్యం రవాణా సౌకర్యాలు కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం కల్పించడంతో పాటు మూడంచెల వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువగా గ్రామీణ ప్రాంతాలలో సేవలందించడం జరుగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

శ్రీ సత్య సాయి జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ తరపున పన్నులు మరియు ఇతర వసూలు 80 శాతం చేసినందుకు అలాగే ఓడిఎఫ్ 100% పంచాయతీ పోర్టల్ లో పరిపాలనపరమైన విషయాలు ఇతర వివరాలు 100% నమోదు చేసినందుకు గాను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో పురోగతి సాధించినందుకు కృషిచేసిన సంబంధిత శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా పలువురు డివిజనల్ పంచాయతీ అధికారులు ఉప మండల అభివృద్ధి అధికారులు మరియు 18 మంది పంచాయతీ కార్యదర్శులు జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయం ఉద్యోగ సిబ్బంది తదితరులను జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించి జ్ఞాపికలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజనల్ పంచాయతీ అధికారి శివకుమారి, కదిరి డి ఎల్ డి ఓ అంజనప్ప, బుక్కపట్నం ఉప మండల అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ రెడ్డి, బత్తలపల్లి కృష్ణప్ప తాడిమర్రి విజయ శేఖర నాయుడు ఆగలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ బండి రామకృష్ణారెడ్డి కన్నుమూత...



ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య బండి రామకృష్ణారెడ్డి (84)కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో... హైదరాబాదు డి ఆర్ డి ఏ సమీపంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు... చిత్తూరు జిల్లాలోని రెంటాల చేను గ్రామంలో జన్మించిన రామకృష్ణారెడ్డి తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. హిందీ, పూణెలోని డెక్కన్ కాలేజీలో ఎం.ఏ భాషాశాస్త్రం చదివారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు అన్నామలై విశ్వవిద్యాలయం మరియు సీఐఐఎల్ మైసూర్‌లో పనిచేశారు. ఆ తర్వాత కామన్వెల్త్ ఫెలోషిప్ పై యూకే వెళ్లి ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో ఆండర్సన్ కేస్ గ్రామర్‌పై పీహెచ్‌డీ పట్టా సాధించారు. 1977లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని భాషాశాస్త్ర విభాగంలో లెక్చరర్‌గా చేరి, తర్వాత ప్రొఫెసర్ అయ్యారు. 1990లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి అక్కడే భాషాభివృద్ధి పీఠాధిపతిగా విధులు నిర్వర్తించారు..

## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

- : మంగళగిరిలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్






**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 24 :** స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అందుకున్నారు. గురువారం అమరావతి పరిధిలోని మంగళగిరిలో ఉన్న సీకే కన్వెన్షన్ హాల్ లో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అందుకున్నారు.

- జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓడిఎఫ్ ప్లస్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తిస్థాయి నిర్వహించి అన్నింటినీ ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు అనంతపురం జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ మేరకు గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ కూడా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

## స్వచ్ఛతలో శ్రీ సత్యసాయి జిల్లాకు అవార్డు




**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్ 24:** స్వచ్ఛ్ ఆంధ్ర గ్రామీణ్ లో విశిష్ట ప్రతిభ కనపరిచినందుకు సత్యసాయి జిల్లాకు అవార్డు దక్కింది. రాష్ట్రంలోనే తొలి స్థానంలో అనంతపురం కాగా, ద్వితీయ స్థానంలో సత్యసాయి జిల్లా నిలిచాయి. ఈ మేరకు నేడు విజయవాడలో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డును తీసుకుంటున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ టి యస్ చేతన్ ఈ కార్యక్రమంలో తేజ ఇతర అధికారులు పాల్గొన్నారు

## ధర్మవరం నియోజకవర్గంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 24 :** ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలో ప్రజలు ఇటీవల నీటి ఎద్దడితో తీవ్రంగా బాధపడుతున్న విషయాన్ని పది రోజుల క్రితం ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి రావడంతో, ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు మంత్రి ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండలంలో వెళ్లి ముదిగుబ్బ పంప్ హౌస్ లో ఉన్న మోటర్లు చెడిపోయిన వాటిని పూర్తిగా మరమ్మతులు చేయించి నీటి కొరతను తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ బాబు అక్కడి పనులను పరిశీలించి నీటి ఎద్దడిని నివారించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే మోటార్లను మరమ్మత్తు చేసి మళ్లీ నీటీ సరఫరాను పునరుద్ధించడం పట్ల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తొలుత హరీష్ బాబు సంబంధిత అధికారులతో సమావేశమై సమస్యలపై వారు చర్చించడం జరిగింది. తదుపరి అధికారులు సమస్యలను వివరిస్తూ రెండు స్పేర్ మోటార్లు అవసరం ఉందని, అంతేకాకుండా 20 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల కొత్త సంపు నిర్మించాలన్న, లేదా ఐచికంగా సిపిడబ్ల్యూఎస్ పథకం కింద పది లక్షల లీటర్ల సామర్థ్యము గల సంపు అవసరముందని వారు వివరించారు. ఈ ప్రతిపాదనలు విన్న హరీష్ బాబు మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా మండల గ్రాండ్ కింద చేపడతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, అధికారులు, ముదిగుబ్బ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, గోసాల కృష్ణమూర్తి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా వర్ధంతి సందర్బంగా అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 24:** శ్రీ సత్య సాయి బాబా వర్ధంతి సందర్భంగా ధర్మవరం లో పలువురు సాయి భక్తులు ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ సత్య సాయి సేవా సమితి, సత్య సాయి భజన మండలి, చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ తదితరులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## దేశాభివృద్ధి చూసి ఓర్వలేక

# పాకిస్తాన్ ఈ దాడిని ప్రోత్సహించింది







**- ఎంపి కేశినేని శివనాథ్**

**- మిల్క్ ప్రాజెక్ట్ లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా మానవహారం**

**అంకుశం ప్రతినిధి విజయవాడ: ఏప్రిల్ 24:** దేశ ప్రజలందరూ ఐక్యంగా వుండటం, దేశాభివృద్ధి చూసి ఓర్వలేక ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పక్కదేశమైన పాకిస్తాన్ సహకారంతో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై దాడికి పాల్పడ్డారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మిల్క్ ఫ్యాక్టరీలో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొని ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఉగ్రవాదం నశించాలి, దోషులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ఆధ్వర్యంలోనే ఈ దాడి జరిగిందని భారతదేశం గట్టిగా విశ్వసిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం దేశ ప్రజలందర్నీ కలిచివేసిందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరితో పాటు కాశ్మీర్ ప్రాంత ప్రజలు కూడా శాంతినే కోరుకుంటూ ఈ దాడిని ఖండించారని తెలిపారు. ఇలాంటి దాడుల చేసి దేశ ప్రజల ఐక్యతను విచ్ఛనం చేయలేరని తెలిపారు. సైనిక దుస్తుల్లో వచ్చి ఇలాంటి దాడులకి పాల్పడిన దోషులను త్వరలోనే పట్టుకుని కేంద్రం ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ మిల్క్ ఫ్యాక్టరీ బోర్డ్ మెంబర్స్ , ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# కాసుల కక్కుర్తి కోసం అనపర్తి ఎమ్మెల్యే హిట్లర్ పాలన

**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 24:** బాధితుల పక్షాన నిలబడి, వారికి భోజన ఏర్పాట్లు చేయించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి . వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హామీ ఇచ్చారు. పేదల ఇళ్ల కూల్చివేతపై ఆగ్రహావేశం పెదపూడి మండలం దోమాడ గ్రామంలో పేదలు నివసించే గృహాలను స్థానిక శాసనసభ్యుడు హిట్లర్ రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఎలాంటి సమాచారం లేకుండా, ఆఘమేఘాల మీద అధికారాన్ని అడ్డుపెట్టుకుని కూల్చివేశారు. ఈ గృహాల్లో నివాసముంటున్న వారిలో చాలా మంది కూలీ పనులు చేసుకునే వారు, ఇతరులు గృహాలలో చిన్నపాటి పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నవారు. ముసలివాళ్లు, గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలు ఉన్నారని తెలిసీ కూడా హిట్లర్ రామకృష్ణారెడ్డి ఆదేశాలు మేరకు కనీస కనికరమూ లేకుండా, అందరినీ అర్ధాంతరంగా బయటకు నెట్టేసి ఇళ్లను బలవంతంగా కూల్చివేశారు. భగవంతుడు రామకృష్ణారెడ్డి కి తగిన బుద్ధి చెప్తాడని, మేము కూడా బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని బాధితులు తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న ఈ కుటుంబాలను కక్కుర్తి కమీషన్ల కోసం ఇలాగ అడ్డదారులు తొక్కుతూ పేదలపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లేఔట్ నుంచి వచ్చే కాసుల కోసం కక్కుర్తి పడి ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే నివాసముంటున్న కుటుంబాల ఇళ్లను కూల్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు.



ఇలాంటి హిట్లర్ లాంటి పాలకుడిని అనపర్తి చరిత్రలో ఎన్నడూ చూడలేదు," అని సూర్యనారాయణ రెడ్డి ని కలిసిన స్థానికులు వాపోయారు. స్థానిక శాసనసభ్యుడి నియంతృత్వ ధోరణి, డబ్బు కోసం కక్కుర్తి కారణంగా పేదలు ఇళ్లను కోల్పోయారు. ఈ ఘటనలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అండగా నిలుస్తామని డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి హామీ ఇచ్చారు. సూర్యనారాయణ రెడ్డి దాతృత్వ హృదయంతో బాధితులందరికీ బుధవారం నాడు భోజన ఏర్పాట్లు చేశారు. దోమాడ సర్పంచ్ మీనవల్లి శారదా దేవి దంపతులు గురువారం నాడు బాధితులందరికీ భోజన ఏర్పాట్లు చేసారు. కష్టకాలంలో మాకు అండగా నిలబడిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి, స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ మేమందరం జీవితాంతం రుణపడి ఉంటామని బాధితులు తెలిపారు.

# కూటమి వచ్చాకే రైతులందరికీ యంత్రపరికరాలు అందుతున్నాయి





**- వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- మూడు మండలాల రైతులకు 25లక్షల యంత్ర పరికరాలు పంపిణీ**

**- ఉపాధి హామీ ద్వారా వచ్చే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన**

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 24:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తమ సొంత పార్టీలోని కొందరు రైతులకు మాత్రమే యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు వంటివి వచ్చాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి రైతుకు యంత్రపరికరాలు అందిస్తున్నామన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే సునీత కార్యాలయం ఆవరణంలో ఉంచిన యంత్రాలను పరిశీలించారు. వాటి పనితీరు గురించి ఆరా తీశారు. అలాగే అవి రైతులకు ఎలా ఉపయోగ పడుతాయన్నది కూడా తెలుసుకున్నారు. ఆ తర్వాత వ్యవసాయ అధికారులు శాలువా, గజమాలతో ఎమ్మెల్యే సునీతను ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులకు యంత్రాలను పంపిణీ చేశారు. వీటిలో కల్టివేటర్-స్ప్రింగ్, రిజిడ్, స్టింగ్, పవర్ స్ప్రేయర్, వీడర్, టిల్లర్, లెవలింగ్ బ్లేడ్, రోటావేటర్, బండ్ ఫార్మర్, బాటరీ స్ప్రేయర్, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ వంటి పరికరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లోని 35మంది రైతులకు 25లక్షల విలువైన పరికరాలు అందించామన్నారు. ఇందులో 13లక్షలు రైతులు చెల్లిస్తే.. 12లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. గతంలో ఇదే మూడు మండలాల రైతులకు 25లారీల్లో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదు ఎకరాల వరకు మాత్రమే డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించారని.. అయితే తాము ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాత 10ఎకరాల వరకు సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. అనంతపురం జిల్లా రైతులకు ఏ సమస్య ఉందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారని.. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఏది అడిగినా వెంటనే చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ ద్వారా పండ్లతోటల పెంపకంతో పాటు పలు రకాల పథకాలు వస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిని కేవలం డబ్బు కోసం మాత్రమే చూస్తే మీకు ఎలాంటి ఉపయోగం ఉండదని.. పండ్ల తోటలను ఆరేళ్లు పోషిస్తే.. ఆ తర్వాత మిమ్మల్ని 20 నుంచి 30ఏళ్లు పోషిస్తాయన్నారు. ఇంకా అర్హులైన రైతులందరికీ త్వరలోనే యంత్ర పరికరాలు అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు....

## టీటీడీకి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 24:** మహారాష్ట్రకు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం రూ.1.40 లక్షలు విలువైన బిగాస్ సి12 మాక్స్ 3.0 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథంకు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ దుర్గేష్ గుప్తా స్కూటర్ తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డీఐ సుబ్రమణ్యం పాల్గొన్నారు.





## యూట్యూబ్‌లో అన్నమయ్య సంకీర్తనలు

**టీటీడీ ఈవో జె.శ్యామలరావు**





**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 24:** పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలను ప్రజలందరికీ, ముఖ్యంగా యువతకు యూట్యూబ్ ద్వారా చేరువచేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో ఈవో, వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఇప్పటికే పరిష్కరించబడిన అన్నమయ్య సంకీర్తనలను ఎస్వీబీసీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, వారి సలహాలు, సూచనలతో వేగవంతంగా సంకీర్తనలను యూట్యూబ్‌లో ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. తిరుపతిలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న ఇంజినీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వేసవి సందర్భంగా టిటిడి స్థానిక ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, భక్తుల అధిక రద్దీ నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జేఈఓ వీర బ్రహ్మంకు పలు సూచనలు చేశారు. టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలోని వివిధ ప్రాజెక్టులలో జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులతో ఆయన చర్చించారు. అనంతరం తిరుపతిలోని ఆరోగ్య విభాగం, శ్వేత, టీటీడీ కొనుగోళ్ల విభాగం, స్విమ్స్, విద్యా, వైద్యం, తదితర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో వేద విశ్వవిద్యాలయం విసి శ్రీ రాణి సదాశివమూర్తి, ఎఫ్ ఎ అండ్ సిఏవో బాలాజి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాయి భారతి సేవా సమితి సమావేశం




**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 24:** ధర్మవరం సాంస్కృతిక కళా మండలి లో గురువారం సాయి భారతి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ వార్షికోత్సవ వేడుకలకు రెవెన్యూ డివిజనల్ అధికారి,ధర్మవరం హాజరవడం జరిగినది. సాయి భారతి సేవా సమితి వారి పాఠశాలలో చదివే మానసిక వికలాంగులు మరియు వినికిడి లోపం గల విద్యార్థులకు శిక్షణను ఇచ్చి వారిని తమ తోటి విద్యార్థులతో పోటి పడుటకు సన్నద్ధం చేసి అనుక్షణం సంరక్షిస్తున్న సాయి భారతి సేవా సమితి నిర్వాహకులను అభినందించడం జరిగినది. అలాగే వారికి ప్రభుత్వం తరపున సొంత భవనము నిర్మించుకోనుటకు స్థలమును మునిసిపాలిటీ పరిధిలో వీలయినంత త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. మానసిక వికలాంగులు మరియు వినికిడి లోపం నకు గల కారణాలను తల్లి తండ్రులకు వివరించి భవిష్యత్తులో ఈ లోపాలను నివారించుటకు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమములో రోటరీ క్లబ్ సభ్యులు , ధర్మవరం సాంస్కృతిక కళా మండలి సభ్యులు మరియు పిల్లల తల్లి తండ్రులు పాల్గొనడం జరిగినది.

## దమ్ముంటే భారత సైన్యంతో పోరాడండి

**ఉగ్రదాడిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన**

**ఉగ్రదాడిలో మృతులకు నివాళి.. కుటుంబ సభ్యులకు సానుభూతి**



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 24:** జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవాదులు పిరికిపందల్లా నక్కి నక్కి దాక్కుని అమాయకమైన పర్యాటకుల మీద దాడి చేసి చంపారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పహల్గామ్ ఘటనలో మృతి చెందిన వారికి ఆమె కన్నీటి నివాళి అర్పించారు. అలాగే మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కనగానపల్లితో పాటు రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె అధికారులు, టీడీపీ నాయకులతో కలసి ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. అనంతరం మృతులకు ఆత్మశాంతి కలగాలని కాసేపు మౌనం పాటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ ఘటనలో భర్తలను కోల్పోయి తల్లడిల్లిన మహిళల రోదనలు తనను తీవ్రంగా కలిచి వేశాయని.. కొందరు కుటుంబ పెద్దను కోల్పోయి అనాథలుగా మారారన్నారు. ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో జమ్మూ కాశ్మీర్ ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్వలేక.. ఇలాంటి దాడులతో అక్కడ అలజడులు సృష్టించాలని చూశారన్నారు. భారతదేశం మీద కోపం ఉంటే అమాయక ప్రజలను బలి తీసుకోవడం కాదని.. దమ్ముంటే భారత సైన్యంతో పోరాడాలన్నారు. అప్పుడు తెలుస్తుంది ఎవరు ఏంటో అని సునీత అన్నారు. ఇప్పటికే ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా.. ఈ దాడి పట్ల తీవ్రంగా స్పందించారని.. భారత్ అనుకుంటే ఏం చేస్తుందో ఇప్పటికీ పాకిస్థాన్ కి ఒక క్లారిటీ వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో కచ్చితంగా దీనికి మర్చిపోలేని సమాధానం ఉంటుందన్నారు. మరోసారి భారత్ వైపు చూడాలంటేనే భయపడే విధంగా మోదీ చర్యలు తీసుకోవాలని.. యావత్ దేశం ఆయన వెంట ఉంటుందని ఎమ్మెల్యే సునీత అన్నారు....

## మేనెలలో శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 24:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మే నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. మే 1 నుండి 10వ తేదీ వరకు మధురకవి మరియు శ్రీ అనంత అళ్వార్ ఉత్సవం.మే 2న భాష్యకార్ల శాత్‌మొర నిర్వహించనున్నారు.మే 3న భాష్యకార్ల గంధపు పొడి ఉత్సవం. మే 8న ఉత్తర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు శ్రీ దేవి, భూదేవి సమేగోవిందరాజస్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.మే 9 నుండి 11వ తేదీ వరకు బుగ్గోత్సవం.మే 12న శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం. మే 16, 23, 30వ తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.మే 19వ తేదీ శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు శ్రీభూ సమేత శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు.మే 27న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేతశ్రీపార్థసారథిస్వామివారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు.మే 31 నుండి జూన్ 9వ తేదీ వరకు నమ్మాళ్వార్ ఉత్సవం.